క్లుప్తంగా

నేటి నుంచి వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం నుంచి జూన్ 6వ తేదీ వరకు వాలీబాల్ వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల పీఈటీ కొండా ఉపేందర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వాలీబాల్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చిన్నారికి అండగా ఎన్నారై



ఆర్థికసాయం అందజేస్తున్న ఎన్నారై రవి

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు మండవ శాంతిబాబు అనారోగ్యానికి గురై మృతి చెందాడు. బుధవారం గ్రామానికి చెందిన ఎన్నారై బెల్లంకొండ రవి రూ.పదివేల ఆర్థికసాయాన్ని మృతుడి కుమార్తె కార్తికకు అందజేశారు. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో అనాథగా మారిన చిన్నారి కార్తికకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముందుగా శాంతిబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న టీజీ గాడ్స్ యూనిఫాం అసోసియేషన్ సభ్యులు

మునగాల : కోదాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న మునగాల వాసి నారగాని రాంబాబుగౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం టీజీ గాడ్స్ యూనిఫాం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.57వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. రాంబాబు గౌడ్ మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వల్లపుదాసు శ్రీనివాస్ గౌడ్, మండవ అంజయ్యగౌడ్, గుండు అంజయ్యగౌడ్, కొండా రాంబాబుగౌడ్, కారింగుల నాగయ్యగౌడ్, నారగాని కృష్ణ గౌడ్, గునగంటి సుధాకర్‌గౌడ్, గుడుగుంట్ల రామకృష్ణగౌడ్, నారగాని అంజిగౌడ్ పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

అనంతగిరి : బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపీ మండల సంవరచన ప్రభారి కడియం రామచంద్రయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ జయంతి, అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాలపై, వన్ నేషన్ వన్ ఎలక్షన్, ప్రతినెల జరిగే మన్ కీ బాత్ కార్యక్రమాల ఫీడ్ బ్యాక్ నివేదిక ఇవ్వాలని కోరారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్.సతీష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు వంగవేటి శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు దండా శ్రీనివాసరెడ్డి, మల్లెబోయిన వెంకటేష్‌యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

నడిగూడెం : ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నక్సలైట్లు కూడా మన దేశ పౌరులేనని అన్నారు. కగార్ పేరుతో నక్సలైట్లపై కాల్పులు జరపడం తల్లి తన బిడ్డలను తానే చంపుకున్నట్లు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందన్నారు. తక్షణమే చత్తీస్‌ఘడ్‌లో కాల్పులను విరమించాలని, నక్సలైట్లతో శాంతి చర్చలు చేపట్టాలన్నారు.

బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల, జనగణన ప్రకారం బీసీలకు తగిన రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బుధవారం మఠంపల్లి మండల కేంద్రంలో బీసీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి, బీసీ హక్కుల సాధన కమిటీ నాయకులు కోమరాజు వెంకట్, చంద్రయ్య, బీసీ నాయకులు తదితరులు ఉన్నారు.

'పది'లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

కోదాడ : ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో కోదాడలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ తెలిపారు. స్థానిక బాలుర పాఠశాల విద్యార్థి తాళ్లూరి రేఖశ్రీ 571 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. 99 మంది విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. కోదాడ బాలికల పాఠశాలలో 110 మంది విద్యార్థులకు గాను 103 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.



కోదాడ : ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

జిల్లా టాపర్‌గా ఐల మౌనిక



ఐల మౌనిక



గోసుల త్రిష

హుజూర్‌నగర్ : పదవ తరగతి ఫలితాల్లో హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటారు. ఐల మౌనిక 600 మార్కులకు 571 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం జయప్రద తెలిపారు. గోసుల త్రిష 558 మార్కులతో మండల ద్వితీయ స్థానం, పి.ఉమ 549 మార్కులతో మూడవ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. కె.కీర్తన 535 మార్కులతో నాలుగవ స్థానం, యూ.హెనీమా 530 మార్కులతో ఐదవ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు.

తెలంగాణ మైనార్టీ పాఠశాలలో..

పట్టణంలోని మైనార్టీ పాఠశాల టాపర్లుగా విద్యార్థులు నమిత (567), సాజిద (565), ఫాతిమా (564), నందిని (562), హుమేరా (555) నిలిచినట్లు ప్రిన్సిపాల్ రెహానా తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమె అభినందించారు.

90.33 శాతం ఉత్తీర్ణత

కోదాడరూరల్ : పదవ తరగతి ఫలితాల్లో కోదాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలో 90.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. తొగర్రాయి, ఎర్రవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలోని కాపుగల్లు పాఠశాలకు చెందిన లక్ష్మీరూపిక 551 మార్కులు, కూచిపూడి పాఠశాలకు చెందిన సీహెచ్.శ్రావణి 534, అభిలాష్ 531 మార్కులు, దోరకుంటకు చెందిన ఫౌజియా 531, యమున 514 మార్కులు, నల్లబండగూడెంకు చెందిన పి.అనుష్క అమృతసాయి 530 మార్కులు, గుడిబండకు చెందిన వినీల 523, వెంకటేష్ 520 మార్కులు, కొమరబండకు చెందిన సువర్ణబాబు 521 మార్కులు, గణపవరం గ్రామానికి చెందిన తేజస్విని 511 మార్కులు సాధించి ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు.

377 మంది పాస్..

మునగాల : పదవ తరగతి ఫలితాల్లో మునగాల మండలంలో విద్యార్థులు 98.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. 383 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 377 మంది ఉత్తీర్ణులైట్లు తెలిపారు. గణపవరం, కొక్కిరేణి, నారాయణగూడెం, ముకుందాపురం, బరాఖత్‌గూడెం, నేలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థి 541 మార్కులు, కేజీబీవీ విద్యార్థి 530 మార్కులు సాధించినట్లు తెలిపారు.

నడిగూడెం మండలంలో..



షేక్.నజీమా

నడిగూడెం : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నడిగూడెం మండలంలో 95.73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు బుధవారం తెలిపారు. మొత్తం 281 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 269 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, రామాపురం, రత్నవరం, సిరిపురం ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్‌కె.నజీమా 543 మార్కులతో మండల టాపర్‌గా, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని పి.కృష్ణవేణి 541 మార్కులతో మండల ద్వితీయ స్థానం, సిరిపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.సురేష్ 528 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు విద్యాధికారి తెలిపారు.

చిలుకూరు మండలంలో..



మల్లెపంగు కీర్తి

చిలుకూరు : ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చిలుకూరు మండలంలోని విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 228 మంది విద్యార్థులకు 221 మంది ఉత్తీర్ణత సాధించారు. చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మల్లెపంగు కీర్తి 537 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా కొండాపురం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి మేఘన 527 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించింది. చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాటూరి వికాస్ 511, దొంతగాని కవిత 509 మార్కులు సాధించారు. మండలంలోని నారాయణపురం, ఆచార్యులగూడెం, జెర్రిపోతుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

96.44 శాతం ఉత్తీర్ణత



షేక్ రిజ్వానా

మేళ్లచెరువు : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 393 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరు కాగా బుధవారం వెలువడిన ఫలితాల్లో 379 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి వెంకటరెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా 96.44 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మండలంలోని రేవూరు, మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ రిజ్వానా 532 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

నేరేడుచర్ల మండలంలో..



కీర్తన



చందుప్రియ



ప్రణవి

నేరేడుచర్ల : పదవ తరగతి ఫలితాల్లో నేరేడుచర్ల మండలంలో విద్యార్థులు 94.76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పుట్లూరు సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల, పెంచికల్‌దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. కాగా దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దామరచర్ల ప్రణవి 564 మార్కులు, మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల బాలికల పాఠశాలకు చెందిన కీర్తన, చందుప్రియ 563 మార్కులు సాధించినట్లు తెలిపారు.

మోతె మండలంలో..



ఉబ్బపెల్లి భవ్యశ్రీ



విజయసాగర్

మోతె : పదవ తరగతి ఫలితాల్లో మోతె మండలంలో విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు తెలిపారు. 133 మంది విద్యార్థులకు 126 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. తుమ్మగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఉబ్బపెల్లి భవ్యశ్రీ 516 మార్కులతో మండల ప్రథమ ర్యాంకు సాధించగా, అదే పాఠశాలకు చెందిన పుట్టపాక విజయసాగర్ 511 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కేజీబీవీ విద్యార్థి చింతలపాటి శ్రీజ 509, రావిపహాడ్ పాఠశాలకు చెందిన ఏ.అజయ్ 505 మార్కులు సాధించారు. మండలంలో 9 పాఠశాలలకు గాను 5 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.

గరిడేపల్లి మండలంలో..

గరిడేపల్లి : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గరిడేపల్లి మండలంలో 96.2 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ చత్రునాయక్ బుధవారం తెలిపారు. 264 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 254 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. కీతవారిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.పావని 534 మార్కులు, టి.త్రివేణి 531 మార్కులు, గరిడేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీహరి 524 మార్కులు, కీతవారిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వివేక్ 512 మార్కులు, పొనుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అమీనా 511 మార్కులు సాధించినట్లు తెలిపారు. గానుగబండ, రాయినిగూడెం, కల్మలచెరువు, కీతవారిగూడెం పాఠశాలలకు చెందిన విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థుల విజయఢంకా



జయ ఆదిత్య



అక్షర

హుజూర్‌నగర్ : పదవ తరగతి ఫలితాల్లో హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించినట్లు స్కూల్ చైర్మన్ తుమ్మ లూర్దు సరితమారెడ్డి బుధవారం తెలిపారు. పాఠశాలకు చెందిన జయ ఆదిత్య 582 మార్కులతో స్కూల్ టాపర్‌గా, అక్షర 581 మార్కులు, ఎస్‌కె తోసిఫ్ 580 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 14 మందికి 570 మార్కులు, 122 మంది విద్యార్థులకు 500ల పైగా మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు. 170 మందికి గాను 170 మంది విద్యార్థులు (నూరు శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి 'భూభారతి'

● కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. బుధవారం చింతలపాలెంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర పంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టం-2025పై నిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో భూసమస్యలన్నీ పరిష్కరించి భూ యజమానులకు పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. భూములకు పక్కాగా హద్దులు నిర్ణయించనున్నట్లు ఆయన తెలిపారు. భూ సమస్యలు లేని గ్రామాలను తయారు చేసేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. తొలుత తహసీల్దార్ సురేందర్ రెడ్డి పీపీటీ ద్వారా భూ భారతి చట్టాన్ని రైతులకు సెక్షన్ల వారీగా వివరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, మండల స్పెషల్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ భూపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ దేశ్‌ముఖ్ రాధిక, పీఏసీఎస్ చైర్మన్లు రంగచారి, కోటిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

పవర్ ప్లాంట్‌ను సందర్శించిన కలెక్టర్

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని కృష్ణానదిపై పులిచింతల ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన తెలంగాణ జెన్‌కో పవర్ ప్లాంట్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సందర్శించారు. పవర్ ప్లాంట్‌లో కలియదిరిగి జెన్‌కో ఎస్ఈ దేశ్యా నాయక్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులు ఉన్నారు.

ముగిసిన ఎద్దుల పందేలు



బండ లాగుతున్న గిత్తలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా స్థానిక శుభోదయం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దుల పందేలు మంగళవారం అర్ధరాత్రితో ముగిశాయి. రెండు పండ్ల విభాగంలో హుజూర్‌నగర్‌కు చెందిన సురేష్‌సంధ్య గిత్తలు మొదటి బహుమతి, పల్నాడు జిల్లాకు చెందిన మణికంఠ గిత్తలు సంయుక్తంగా గెలుపొందాయి. రెండవ బహుమతిని బెస్తవారిపేటకు చెందిన వెంకటచైతన్య గిత్తలు, మూడవ బహుమతిని గిద్దలూరుకు చెందిన తనుష్‌కుమార్‌గౌడ్ గిత్తలు గెలుపొందాయి. మొత్తం 10 జతల గిత్తలు వరుసగా పది బహుమతులు గెలుపొందాయి. దాతల సహకారంతో విజేతలకు నగదు, షీల్డ్‌లు అందజేసినట్లు శుభోదయం యువజన సంఘం అధ్యక్షుడు బుధవారం తెలిపారు. కార్యక్రమంలో ఫాదర్ మార్టీన్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి, చిన్నపరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బాలశౌరిరెడ్డి, ఆంటోనీరెడ్డి, థామస్‌రెడ్డి, సోసఫ్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవలో వాసవీ క్లబ్ ముందంజ

కోదాడ : సేవా కార్యక్రమాలు చేపట్టడంలో వాసవీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కోదాడ వాసవీ క్లబ్ అధ్యక్షుడు శేకు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కోదాడలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపట్టి మాట్లాడారు. శనగల రాధాకృష్ణ వికలాంగుల కేంద్రంలో వికలాంగులకు, కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. విజయసాయి ఎంటర్ ప్రైజెస్ వద్ద ఆటో డ్రైవర్లకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాలలో తోట రమేష్, రజనికుమారి, సన్నె శశికుమార్, సరిత, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, లక్ష్మీనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, పబ్బా గీత, గుడుగుంట్ల సాయి పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

పేద ప్రజల ఆప్తురాలు పశ్య కన్నమ్మ

● ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హుజూర్‌నగర్ : పేద ప్రజల ఆప్తురాలు పశ్య కన్నమ్మ అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, సీపీఐ నాయకురాలు పశ్య కన్నమ్మ మృతి చెందారు. బుధవారం హుజూర్‌నగర్‌లో ఆమె మృతదేహంపై ఆయన పార్టీ జెండా కప్పి నివాళులర్పించి మాట్లాడారు. కన్నమ్మ పట్టణంలోని అరుణ అసఫ్ అలీ భవన్‌లో మహిళలకు అనేక అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించి వారు స్వశక్తితో బతికేలా మార్గం చూపారని కొనియాడారు. ఆమె మరణం పార్టీకి, మహిళలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు పశ్య పద్మ, ఎం.వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, మండవ వెంకటేశ్వర్లు, కృష్ణ, వెంకటప్పయ్య, ప్రసాద్, రమేష్, వెంకటేశ్వర్లు, సాయిబెల్లి, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కన్నమ్మ మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సాంబశివరావు, సీపీఐ నేతలు

యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

● ఏఎస్పీ నాగేశ్వరరావు

మోతె : గ్రామాల్లో ప్రజలు కలిసిమెలసి ఉంటూ శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఏఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టాలు, జైళ్లు, కోర్టులు, సెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత గుట్కా, గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్సై యాదవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగేశ్వరరావు

ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

మునగాల : కొనుగోలు కేంద్రాల్లో కాంటాలైన ధాన్యాన్ని మిల్లర్లు వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు మిల్లర్లను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్, బాలాజీ రైస్ ఇండస్ట్రీస్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎక్కువ మొత్తంలో లారీలు వస్తున్నందున ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకొని దిగుమతి చేసుకోవాలన్నారు. వర్షాలు కురిస్తే లారీలలో ధాన్యం ఉంటే తడిసే అవకాశం ఉందని, మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని గోదాములలో దిగుమతి చేసుకోవాలని సూచించారు.



మునగాలలోని నాగార్జున మిల్లులో రికార్డులను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

మేడే వేడుకలను విజయవంతం చేయాలి

చిలుకూరు : సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించబోయే మే డే వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. బుధవారం చిలుకూరు మండల కేంద్రంలోని సీపీఐ భవన్‌లో జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 6వ తేదీన సీపీఐ చిలుకూరు మండల మండల మహాసభను నారాయణపురంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా, మండల నాయకులు సాహెబ్ అలీ, దొడ్డా వెంకటయ్య, చేపూరి కొండలు, రెమిడాల రాజు, కాంపాంటి వెంకటయ్య, చిలువేరు ఆంజనేయులు, పిల్లుట్ల కనకయ్య, బాలేబోయిన రాంబాబు, సిరాపురపు శ్రీను, వడ్డేపల్లి కోటేష్, నాగేశ్వరరావు, వెంకటయ్య, కోటయ్య, అలివేలు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మేడే ర్యాలీని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : మే డే సందర్భంగా గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు తిరపయ్య, లాలయ్య, శ్రీను, రామారావు, వీరబాబు, రమేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఉద్యోగ విరమణ సన్మానం

అనంతగిరి : మండలంలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కోటయ్య బుధవారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగదా కోటయ్య నిబద్ధతో పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దొంగరి లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు ఎంఎస్ఆర్.మూర్తి, నిరంజన్‌రెడ్డి, ఆశాజ్యోతి, ఉపేందర్, బాలాజీ, జాకీర్, రమాదేవి, గుర్వయ్య, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ కృష్ణవేణి, అవరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



కోటయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత పాటించాలి

నేరేడుచర్ల : ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత పాటించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయాలని, పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకు పోను మిగిలిన ఇళ్లు ఏ గ్రామానికి ఎన్ని మంజూరు చేశారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పెద్ద సైదులు, మున్సిపల్ మాజీ చైర్మన్ జయబాబు, సుదర్శన్ పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో బుధవారం రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు జరుపుకుంటున్న ఉప్పల లక్ష్మారెడ్డి, మంచు శ్రీరాములును శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, సత్యనారాయణ, బుద్ధారెడ్డి, సుందరయ్య, వీరభద్రరావు, శ్రీరామ్‌రెడ్డి, శశికళ, థెరిసా, రామస్వామి, సైదిరెడ్డి, సీతారాములు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

మునగాల : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కోదండ రామాపురంలో గల హరిజన కాలనీలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై ప్రజలకు అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వి వాహాలు చేయాలని సూచించారు. ఆర్ఐ రామారావు, ప్రత్యేక అధికారి సత్యనా రాయణ, పంచాయతీ కార్యదర్శి కవిత, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

హుజూర్‌నగర్‌రూరల్ : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటన హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అమరవరం గ్రామానికి చెందిన షేక్ సైదులుకు చెందిన పాడి గేదెను రోజుమాదిరిగా బుధవారం మేత కోసం వదిలిపెట్టారు. గ్రామ శివారులో గంగదేవి బావికి ఉన్న విద్యుత్ మోటారు తీగలు కిందకు వెలాడి ఉండడంతో గేదె తీగలకు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు బాధిత పాడి రైతు తెలిపారు. పాడి గేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు.

శాంతిబాబు మృతి పార్టీకి తీరని లోటు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి మండవ శాంతిబాబు మృతి పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన శాంతిబాబు సంతాప సభ బుధవారం కలకోవలో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జునరెడ్డి మాట్లాడారు. తొలుత శాంతిబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొంపెల్లి లింగయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, వెంకటకోటమ్మ, స్టాలిన్‌రెడ్డి పాల్గొన్నారు.